క్లుప్తంగా

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహేశ్వరం: మండల పరిధిలోని ఉప్పుగడ్డ తండా, రామచంద్రగూడ, చిన్న తూప్ర, పెద్దమ్మ తండా, ఉప్పుగడ్డ తండా సంత్ సేవాలాల్ ఆలయం వద్ద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం ఉదయం 10గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీడీఓ నర్సింహ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరవ్వాలని ఎంపీడీఓ కోరారు.

పెద్దమ్మ తండాలో..

కందుకూరు: మండల పరిధిలోని పెద్దమ్మతండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం మంత్రి సబితారెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

నూతన సీఐకి సన్మానం



సీఐని సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, డీఈ తదితరులు

మహేశ్వరం: మహేశ్వరం కొత్త సీఐ మునిని ఎంపీపీ రఘుమారెడ్డి, ఎంపీడీఓ నర్సింహ, ఇతర శాఖల అధికారులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. నేరాలు, దొంగతనాలను నియంత్రించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం సీఐ కృషి చేయాలని ఎంపీపీ కోరారు. సీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంధ్యానాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జగన్మోహన్‌రెడ్డి, ఏఈ పాల్గొన్నారు.

అమ్మవారికి కుంకుమార్చన



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతి యైన రోజు కావడంతో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. శివుడికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సహకారం

బడంగ్‌పేట్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి



మృతదేహానికి నివాళి అర్పిస్తున్న నర్సింహారెడ్డి

మహేశ్వరం: ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం ఎల్లవేలలా అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బడంగ్‌పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన దానప్పగారి జంగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కుమార్, నారాయణ, సేవ్యా నాయక్, ఆనంద్ నాయక్, ఘాస్సీరామ్ నాయక్, లాజర్, శ్రీకాంత్, భిక్షపతి, రాజు, రవి, శ్రీకాంత్ తదితరులున్నారు.

పారదర్శక పాలన కోసమే వార్డు కార్యాలయాలు

విద్యాశాఖా మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ప్రజలకు పారదర్శకమైన సత్వర సేవలందించాలనే ఉద్దేశ్యంతోనే వార్డు కార్యాలయాలన్ని ఏర్పాటు చేశామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్ కృష్ణానగర్ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. సమస్యలను పరిష్కరించే దిశగా చేపట్టిన వార్డుస్థాయి పాలనతో ప్రజలకు మరింత చేరువగా సేవలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమీషనర్ పంకజ, తహిసీల్దార్ జయశ్రీ, డీసీ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎక్కడి పనులు అక్కడే

- శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.2కోట్ల నిధుల మంజూరు
- ఏడాదైనా ప్రారంభించని వైనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



జిల్లెలగూడ సాయినగర్ కాలనీలోని శ్మశానవాటిక

మీర్‌పేట: నిధులు మంజూరయ్యాయి.. కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్నారు.. సంవత్సరం దాటినా శ్మశానవాటికల్లో పనులు మొదలు పెట్టడానికి ముహూర్తం కుదరడం లేదు..! వివరాల్లోకి వెళితే. మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని సిర్లాహిల్స్, జిల్లెలగూడ సాయినగర్ కాలనీల్లోని శ్మశానవాటికల అభివృద్ధికి ప్రభుత్వం రూ.కోటి చొప్పున రెండు కోట్లు నిధులు మంజూరు చేసింది. శ్మశానవాటికకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని. నాలుగు నెలల్లోగా పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సబితారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కానీ నేటికీ పనులు ప్రారంభించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దహన సంస్కారాలకు వెళితే కనీస వసతులు లేక, స్నానాలు చేసేందుకు గదులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.

ముందుకు రాని కాంట్రాక్టర్లు

శ్మశానవాటికల్లో అభివృద్ధి పనులకు సంబంధించి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని.. సకాలంలో బిల్లులు వస్తాయో, లేదోనన్న కారణంతో పనులు ప్రారంభించడం లేదని, దీనికి తోడు డిజైన్ల మార్పు పేరుతో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తెలుస్తోంది. శ్మశానవాటికలను వైకుంఠధామాలుగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు సైతం మంజూరు చేసినా కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని పనులను వేరొకరికి అప్పగించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వారంలో పనులు ప్రారంభం

పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు ఇదివరకే నోటీసులిచ్చాం. శ్మశానవాటికల్లో వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– గోపీనాథ్, డీఈ, మీర్‌పేట కార్పొరేషన్

బీజేపీ గెలుపుతో సమస్యలు దూరం

పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్



ప్లాటినం సిటీ కాలనీవాసులతో మాట్లాడుతున్న అందెల శ్రీరాములుయాదవ్

బడంగ్‌పేట్: బీజేపీ గెలుపుతో సమస్యలన్నీ దూరమవుతాయని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని ప్లాటినం సిటీ కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి సమస్యలను వివరించారు. అనంతరం అందెల మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధి నుంచి ప్రభుత్వానికి వస్తున్న లిక్కర్ ఆదాయంలో సగం కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీధర్‌రెడ్డి, కాలనీవాసులు, నాదర్‌గుల్ వాసులు పాల్గొన్నారు.

మొరాయించిన ఎక్స్‌ప్రెస్ బస్సు



పహాడీషరీఫ్ పీఎస్ ఎదుట మొరాయించిన అచ్చంపేట ఎక్స్‌ప్రెస్

పహాడీషరీఫ్: ఆర్టీసీ నష్టాల బాట పడుతుందంటూ గగ్గోలు పెట్టే యాజమాన్యం బస్సులను కండీషన్‌లో ఉంచడంలో విఫలమవుతోంది. బస్సును ఎక్కిన ప్రయాణికుడు ఎలాంటి అవాంతరాలు లేకుండా క్షేమంగా గమ్యస్థానానికి చేరుకుంటానన్న నమ్మకం కలిగించినప్పుడే.. ప్రయాణికులు ఆదరిస్తారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో బస్సులను కండీషన్‌లో ఉంచకపోవడంతో మార్గం మధ్యలోనే మొరాయిస్తున్న ఘటనలు వెలుగుజూస్తున్నాయి. సిటీ బస్సులే కాకుండా జిల్లా సర్వీసుల పరిస్థితి ఇలాగే ఉండడంతో ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అచ్చంపేట వెళ్లాల్సిన ఎక్స్‌ప్రెస్ బస్సు పహాడీషరీఫ్‌లో మొరాయించింది. దీంతో కండక్టర్ అనంతరం మరో బస్సు ఎక్కించి పంపించారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషిచేయాలి



పులిమామడి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జెడ్పీటీసీ తదితరులు

కందుకూరు: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జెడ్పీటీసీ జంగారెడ్డి అన్నారు. కందుకూరు మండలం పులిమామిడి, ముచ్చర్ల, జైత్వారం, కొత్తగూడ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్నం భోజనం పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పాఠశాలల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, ప్రైవేట్‌కు ధీటుగా బోధన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రాంచంద్రారెడ్డి, అనిత, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దామోదర్‌గౌడ్, బీసీసెల్ అధ్యక్షుడు పాండుగౌడ్, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ



ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న చంద్రకాంత్ గౌడ్ తదితరులు

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎం.చంద్రకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాయకులు నాగరాజ్‌గౌడ్, అశోక్ సింధు, రాంబాబు, కాశీనాథ్, నాగు, శ్రీను పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి భారీగా నిధులు

మంత్రి సబితారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.4.16 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జలమండలి, హెచ్‌ఎండీఏ, మున్సిపాలిటీ, టీఎస్ఐఐసీ, టీయూఎఫ్ఐడీసీ తదితర నిధులతో ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో వంద కోట్లతో తాగునీటి పనులు కొనసాగుతున్నాయన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తోందన్నారు. బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2.87కోట్ల హెచ్‌ఎండీఏ నిధులను మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వసంత, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, యూసుఫ్ పటేల్, కొండల్‌యాదవ్, రాజేశ్, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యలోనే వెళ్లిపోయిన మంత్రి

జల్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి మధ్యలోనే వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. పహాడీషరీఫ్ నుంచి క్యూబా కాలనీ వరకు పలు అభివృద్ధి పనుల ప్రారంభంలో ఇద్దరు పాల్గొనగా.. అక్కడి నుంచి మంత్రి వెళ్లిపోగా ఎర్రకుంట, కొత్తపేట, బిస్మిల్లా కాలనీలలో ఎంపీ ఒక్కరే శంకుస్థాపనలు కొనసాగించారు. ఎంపీ వెంట స్థానిక మజ్లిస్ నాయకుల హడావిడి కనిపించింది. ఎన్నికల వేళ గ్రూప్ రాజకీయాలు కొనసాగుతుండడం పట్ల సొంత పార్టీ నేతలే విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమకారిణి బిడ్డకు ఆర్థికసాయం

హుడాకాంప్లెక్స్: ఒక ఉద్యమకారిణి తన బిడ్డ చదువుకు ఇబ్బంది పడుతుందని తెలుసుకుని అధికార పార్టీ నాయకుడు ఆర్థికసాయం అందజేశాడు. ఇరుగు సుధా, వెంకన్న దంపతుల కూతురు ఇరుగు వెన్నెలకు ప్రైవేటు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఫీజు కట్టడానికి ఆందోళన చెందారు. ఆర్థికంగా వెనుకబడిన దంపతులు సాయం కోసం చూస్తుండగా విషయం తెలిసిన బీఆర్ఎస్ నాయకుడు చొక్కారపు రిషిగుప్తా ఆమె చదువు కోసం ఫీజు కట్టడానికి సంవత్సరానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.50 వేలు ఇవ్వడానికి ముందుకు వచ్చాడు. శుక్రవారం సరూర్‌నగర్ వార్డు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుధా దంపతులకు విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్ యాదవ్, ఐ.అంకిరెడ్డి, అశోక్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం



మీర్‌పేట: జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది



బడంగ్‌పేట: జాతీయ జెండా ఎగుర వేస్తున్న మేయర్ పారిజాత

మీర్‌పేట: దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కార్పొరేషన్‌లో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మీర్‌పేట కూడలి నుంచి స్వాగత్‌గ్రాండ్ వరకు జరిగిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మానవహారం నిర్వహించి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా మేయర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి పట్టణ ప్రగతి, టీఎస్ బీపాస్ నివేదికలను ఆవిష్కరించి వినిపించారు. కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య సిబ్బందిని సత్కరించి, ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, డీఈ గోపీనాథ్, ఆర్ఓ అంజన్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ సుధీర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



తుక్కుగూడ: ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది

బడంగ్‌పేట్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం క్రీడా ప్రాంగణంలో సిబ్బంది మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడా ప్రాంగణం నుంచి బడంగ్‌పేట్ కార్పొరేషన్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మేయర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన పారిశుధ్య సిబ్బందికి ప్రశాంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, బడంగ్‌పేటలో జరిగిన అభివృద్ధి, పొందిన అవార్డులను అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, డీఈఈలు అశోక్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, మేనేజర్ నాగేశ్, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సన్మానం

తుక్కుగూడ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ ప్రగతి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలను నిర్వహించారు. జాతీయ రహదారి పై ర్యాలీ అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. మున్సిపల్ సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శివకుమర్, యాదగిరిరెడ్డి, రవి నాయక్, సుమన్, లావణ్య, తేజస్విని, పద్మ, భావన, విలాస్, ఏఈఈ కె.భార్గవ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు రక్షణేది?

కద్తాల్: మండల పరిధిలోని మెజార్టీ పాఠశాలలకు ప్రహరీలు లేవు. ప్రధానంగా మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాలకు రక్షణ కరువైంది. ప్రహరీ లేకపోవడంతో పాఠశాల మూగజీవాలకు నిలయంగా మారింది. చీకటిపడితే మందుబాబులకు అడ్డాగా మారింది. దీనికి తోడు పాఠశాలలకు నైట్‌వాచ్‌మెన్‌ల నియామకం చేపట్టకపోవడంతో రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కొందరు పాఠశాలలోని వస్తువులను ఎత్తుకెళ్తూ చోరీలకు పాల్పడుతున్నారు. రాత్రివేళలో మద్యం సేవించడంతో పాటు ఖాళీ సీసాలను వదిలేయడం వంటివి చేస్తున్నారు. ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో మద్యంసీసాలు, వ్యర్థపదార్థాలు ఉండటంతో ఆటలు ఆడేప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదంటూ వాపోతున్నారు.

కొన్నింటికే ప్రహరీలు..

మండల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, డీఎస్‌టీ, ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటిలో కొన్నింటికి మాత్రమే ప్రహరీల నిర్మాణం చేపట్టారు. మిగతా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం చేపట్టలేదు. కనీసం అటెండర్లు కూడా లేరు. ప్రత్యేకించి 400కు పైగా విద్యార్థులు గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక వస్తువులకు రక్షణ కరువైంది. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన పాఠశాలలో కంప్యూటర్‌లు, ఇతర విలువైన సామగ్రి సమకూర్చినా రాత్రివేళల్లో వాటికి రక్షణ లేకుండా పోయింది. మండలంలోని రేఖ్యతండా, గడ్డమీదితండా, పోచమ్మగడ్డ, కానుగుబావి, పల్లెచెలక, మద్దెలకుంట, రావిచేడ్ ప్రాథమిక పాఠశాల, పుల్లేరుబోడ్, చెన్నారంతండా, గుర్లకుంటతండాతో పాటు పలు పాఠశాలలకు నేటికీ ప్రహరీలు లేవు. దీంతో ఆయా పాఠశాలల ఆవరణలో మూగజీవాలు సంచరిస్తున్నాయి. ప్రభుత్వం మనఊరు–మనబడి కింద పాఠశాలల్లో టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, ఫర్నీచర్ ఏర్పాటు, మరమ్మతులు, శిథిలమైన గదుల స్థానంలో నూతన గదుల నిర్మాణం, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ప్రహరీల నిర్మాణం చేపడుతోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని పాఠశాలలకు నైట్ వాచ్‌మెన్, ప్రహరీల నిర్మాణం చేపట్టి రక్షణ కల్పించాలని ఉపాధ్యాయయులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణాలకు భూమిపూజ

ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని మల్‌శెట్టిగూడలో శుక్రవారం శ్రీ కంట మహేశ్వర ఆలయ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ ఈ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ నిర్మాణానికి..

కద్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో మైసమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సులోచన శుక్రవారం భూమిపూజ చేశారు. ఆలయాల నిర్మాణంతో భక్తిభావం పెంపొందుతుందని.. ఆలయ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహగౌడ్, ఉపసర్పంచ్ గణేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యాదగిరి, కవిత, మహేందర్‌గౌడ్, జెనిల్ కుమార్, బాల్‌రాజ్, చెన్నయ్య, చందు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: శంకుస్థాపన చేస్తున్న క్యామ

25 నుంచి పంచాయతీ సిబ్బంది సమ్మెబాట

ఎంపీడీఓకు నోటీసు అందజేత

ఇబ్రహీంపట్నం: ఈనెల 25 నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెబాట పట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ క్రాంతికిరణ్‌కు సమ్మె నోటీసును జేఏసీ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ జేఏసీ మండల అధ్యక్షులు బాలప్ప, కార్యదర్శి దేవదాసు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్స్, కారోబార్స్, బిల్ కలెక్టర్స్, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టనున్నట్లు చెప్పారు. పంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పీఆర్సీ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనం చెల్లించాలన్నారు. జీఓ నంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా ప్రతిపాదికన పంచాయితీల్లో కార్మికుల సంఖ్య పెంచాలని.. ప్రత్యేక గ్రాంటు కేటాయించి వేతనాలు ఇవ్వాలని, ప్రతినెల జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్‌లతో సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాల ప్రారంభోత్సవం వాయిదా

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని మూడు డివిజన్ల వార్డు కార్యాలయాల ప్రారంభోత్సవం వాయిదా పడింది. చైతన్యపురి, బీఎన్‌రెడ్డి నగర్, గడ్డిఅన్నారం డివిజన్ల కోసం ఎంపిక చేసిన వార్డు కార్యాలయ భవనాలలో ఏర్పాట్లు పూర్తి కాక పోవటంతో వాయిదా వేసినట్లు తెలుస్తుంది. ప్రారంభోత్సవం ఈనెల 22కు వాయిదా పడినట్లు కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.